RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 365. పేజీలు - 05 వెల - 04/- శనివారం 21 సెప్టెంబర్ 2024



## డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట

**కల్తీ నెయ్యి అంటూ బాబు కట్టుకథలు**

**భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమా**


**ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్నే కొనసాగించాం**

**మీడియా సమావేశంలో మాజీ సీఎం జగన్ ఆగ్రహం**

అమరావతి,సెప్టెంబర్20ఆంధ్ర ప్రగతి :
తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఖండించారు. ఒక సీఎం ఇలా అబద్దాలు ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా? అని నిలదీశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన జగన్.. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ జరిగినట్లు వంద రోజుల తరువాత ఎందుకు బయటకొచ్చిందని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలోనే కల్తీ జరిగినట్లు తేలిందన్నారు. దశాబ్దాలుగా లడ్డూ తయారీ విధానంలో ఒకే పక్రియ కొనసాగుతోందన్నారు.**మిగతాది 2లో...**




## ప్రతి నెల ఒకటో తేదీన పేదల సేవలో



**ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన**

**ప్రకాశంలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం**

**గత ప్రభుత్వానికి..మాకు తేడా చూడండి**

**జగన్ లాంటి సిఎంను తాను జన్మలో చూడలేదు**

**కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

ఒంగోలు,సెప్టెంబర్20ఆంధ్ర ప్రగతి :
ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం అని వివరించారు. ఇదిలావుంటే వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చాలామంది ముఖ్యమంత్రులను చూశానని.. కానీ జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోనని అన్నారు. ప్రకాశం జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వస్తున్నాడంటే దారి వెంట చెట్లు మొత్తం కొట్టేసేవారని, పరదాల మాటున వచ్చేవారని విమర్శించారు. రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఆగిపోయేదని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడనివిధంగా కూటమికి విజయం కట్టబెట్టారని అన్నారు. జగన్ సభలకు డ్వాక్రా మహిళలను లాక్కుని వచ్చేవారని ఆరోపణలు చేశారు**మిగతాది 2లో...**



**ఏఐఐబీ బ్యాంకు సహాయంతో**

## పల్లెల్లో పక్కా రోడ్లు.!

-250 జనాభా దాటిన గ్రామాలన్నీ అనుసంధానం చేసే ప్రణాళిక.

-వరదలకు, వర్షాలకు పాడవకుండా రోడ్ల నిర్మాణం.

-గ్రామీణ రోడ్ల స్థితిగతులు మార్చేందుకు కొత్త ప్రాజెక్టు.

**లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనపై**

## కేంద్ర ప్రభుత్వం ఆరా

**నివేదిక ఇవ్వాలని కోరని జెపి నడ్డా**



న్యూఢిల్లీ,సెప్టెంబర్20ఆంధ్ర ప్రగతి : తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ నేను సీఎం చంద్రబాబుతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా స్పందించారు.**మిగతాది 2లో...**

**ముంబై నటి జెత్వానీ వ్యవహారంలో**

## కుక్కల విద్యాసాగర్ అరెస్ట్

**స్నేహితుడి సెల్‌ఫోన్ వాడుతున్నట్టు సాంకేతికత సాయంతో గుర్తింపు**

**చాకచక్యంగా అరెస్ట్ చేసిన పోలీసులు**





విజయవాడ సెప్టెంబర్20ఆంధ్ర ప్రగతి :
ముంబై నటి కాదంబరీ జెత్వానీకి గత ప్రభుత్వ హయాంలో ఎదురైన ఇబ్బందుల వ్యవహారంలో కీలక పరిణామం జరిగింది. నటి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు ఇవాళ (శుక్రవారం) వైసీపీ నాయకుడు కుక్కల విద్యాసాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వేరే రాష్ట్రంలో ఉన్న అతడిని అరెస్ట్ చేసినట్టుగా తెలుస్తోంది. కాదంబరి జెత్వానీ కేసు పెట్టిన తర్వాత కుక్కల విద్యాసాగర్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నారు. తన స్నేహితుడి మొబైల్ ఫోన్‌ను వాడారు. అయితే సాంకేతికతను ఉపయోగించి అతడి జాడను పోలీసులు గుర్తించారు. అతడు ఉన్నచోటుకే వెళ్లి అరెస్ట్ చేశారు.కాగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నటి కాదంబరి జెత్వానీపై కుక్కల విద్యాసాగర్ చేసిన ఫిర్యాదు ఆధారంగానే ఆమెను పోలీసులు విజయవాడ తీసుకొచ్చారు. దీంతో ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జెత్వానీ ఈ మధ్యే ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా చేర్చారు.

## ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా

- వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు: మంత్రి నారా లోకేశ్
- యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ అమలు చేస్తానన్న మంత్రి
- అభివృద్ధి చేసి చిత్తూరు జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని వ్యాఖ్య
- బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి
- రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని వెల్లడి



చిత్తూరు సెప్టెంబర్20ఆంధ్ర ప్రగతి :
యువగళం పాదయాత్రలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. యువగళం 100 కిమీ పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు గ్రామ ప్రజల ఆనందోత్సాహాల నడుమ బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను మంత్రి లోకేశ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాబోయే 5 ఏళ్లలో చిత్తూరు జిల్లా సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనని పేర్కొన్నారు. గతేడాది జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి తాను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిందని తెలిపారు.
**మిగతాది 2లో...**

## 'సనాతన ధర్మ రక్షణ బోర్డు' ఏర్పాటు చేయాలి

- తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- జంతువుల కొవ్వు కలపడం బాధాకరమన్న పవన్
- ఇది అందరి మనోభావాలనూ దెబ్బతీసిందని వ్యాఖ్య
- దేశంలోని దేవాలయాల సమస్యల పరిశీలనకు
- 'సనాతన ధర్మ రక్షణ బోర్డు' ఏర్పాటుకు డిమాండ్



విజయవాడ సెప్టెంబర్20ఆంధ్ర ప్రగతి :
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన రిప్లై ఇవ్వడం జరిగింది.
ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్న పవన్.. వైసీపీ హయాంలో పనిచేసిన టీటీడీ బోర్డు ఎన్నో ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడం బాధాకరమని అన్నారు. ఇది అందరి మనోభావాలనూ దెబ్బతీసిందన్నారు. బాధ్యులపై సాధ్యమైనంత కఠిన చర్యలు తీసుకోవడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ తెలిపారు.అలాగే దేశంలోని దేవాలయాలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిశీలించేలా జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మ రక్షణ బోర్డు'ని ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జాతీయ స్థాయిలో విధాన నిర్ణేతలు, మత పెద్దలు, న్యాయవ్యవస్థ, పౌరులు, మీడియా, వారి సంబంధిత డొమైన్‌లందరిచే ఈ విషయంపై చర్చ జరగాలి. సనాతన ధర్మాన్ని ఏ రూపంలోనైనా అపవిత్రం చేయకుండా ఉండేలా అందరూ కలిసిరావాలి అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో'

**(మొదటి పేజీ తరువాయి)**

.మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి ఉండేదని తెలిపారు. 'మేము, మా మిత్రుడు పవన్ కళ్యాణ్, మోదీ పరిపాలనలో ఎలా ఉందో మీరే చూడొచ్చు. ఈ 100 రోజులు పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మా ప్రభుత్వం 4 వేల పెన్షన్ ఇస్తుంది. ప్రతీ ఒక్క ఇంటికి లాభం కలగాలని ఆలోచన చేశాం. మొదటగా పెన్షన్ ఇచ్చింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. తాను మొదటిసారి సీఎం అయిన తర్వాత 75 రూపాయలకు పెన్షన్ పెంచా. ఇప్పుడిచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు నేనే పెంచా. ఉద్యోగులకు సెలవులు వచ్చినా జీతాలు ఇచ్చాం. ప్రతీ నెలకు ఒకసారి అధికారులు మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా ప్రణాళిక చేశాను. నేను వెళ్లి పరిశీలించి ఇళ్ల వద్ద వారి సమస్యలు తెలుసుకున్నా. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడ్డ పఠాన్ కాజావలి కుటుంబానికి ఆదుకుంటాం. గాడి తప్పిన పాలనను గాడిలో పెడతామని మమ్మల్ని గెలిపించారు. అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు. పేదల పట్ల ఉదారంగా ఉంటా.. అధికారులు తప్పులు చేస్తే వదిలిపెట్టను. జగన్ శిష్యులు కొందరికి ప్రభుత్వం అంటే లెక్కలేనితనం ఉంది. ఎదురుదాడి చేస్తే భయపడతారనుకుంటున్నారు. ఎదురుదాడి చేస్తే భయపడను.. తాటతీస్తాఅని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# డైవర్షన్ పాలిటిక్స్‌లో చంద్రబాబు దిట్ట

**(మొదటి పేజీ తరువాయి)** 100 రోజుల పాలనలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేకపోయారని.. వారి వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్త వివాదాన్ని తెరమీదకు తీసుకువచ్చారని జగన్ ఆరోపించారు. లడ్డూ తయారీకి వాడే నెయ్యి కల్తీ అయ్యిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలు కట్టుకథ అని అన్నారు. చంద్రబాబు హయాంలోనూ క్వాల్గి÷ అవ్వని నెయ్యిని రిజెక్ట్ చేశారని జగన్ గుర్తు చేశారు. నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని చెప్పడం న్యాయమేనా? అని ప్రశ్నించారు. శాంపిల్స్ క్వాలిఫై అని రిపోర్ట్ వచ్చిన తరువాతే నెయ్యి ట్యాంకర్‌ను తిరుమలకు పంపిస్తారని జగన్ వివరించారు. ప్రతి విషయంలోనూ డైవర్షన్ పాలిటిక్సే కనిపిస్తున్నాయని కూటమి ప్రభుత్వం తీరుపై జగన్ విమర్శలు గుప్పించారు. ఆటవిక పాలనపై ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే మదనపల్లి ÷ల్స్ దగ్ధం పేరుతో డైవర్షన్ చేశారని.. స్కాముల్లో తనను అరెస్ట్ చేశారంటూ ఐఏఎస్, ఐపీఎస్‌లను వేధిస్తున్నారని జగన్ ఆరోపించారు. ముంబై నుంచి హీరోయిన్‌ను తీసుకొచ్చి మరో డైవర్షన్‌కు తెర తీశారని జగన్ ఆరోపించారు. భగవంతుడిని కూడా రాజకీయాలకు వాడుకోవడం ఏంటని అన్నారు జగన్. లడ్డూ తయారీ చేసే నెయ్యిలో జంతువుల కొవ్వు అనేది కట్టుకథ అని అన్నారు. ఇంతటి నీచమైన పనిని ఎవరైనా చేస్తారా? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఇలా పచ్చి అబద్దాలు చెప్పడం ఏంటన్నారు. ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారని.. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదన్నారు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని జగన్ స్పష్టం చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్నట్లుగానే.. ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతుందన్నారు జగన్. నెయ్యి తెచ్చే ప్రతి ట్యాంకర్ గుర్తింపు సర్టిఫికెట్ తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ట్యాంకు శాంపిల్లను మూడుసార్లు టెస్ట్ చేస్తారని.. మూడు టెస్టులు పాసైతేనే ఆ సామాగ్రిని టీటీడీ అనుమతిస్తుందని జగన్ చెప్పారు. చంద్రబాబు జరగనిది జరిగినట్లు అబద్దాలు చెబుతున్నారని జగన్ విమర్శించారు. జులై 12న శాంపిల్స్ తీసుకున్నారని.. అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడే ఉన్నారు కదా? అని జగన్ ప్రశ్నించారు. జులై 17న ఎన్‌డీడీబీ నెయ్యి శాంపిల్స్ పంపించారని..ఎన్‌డీడీబీ ఆ రిపోర్ట్‌ను జులై 23న అందజేసిందన్నారు. మరి జులై 23న రిపోర్ట్ వస్తే ఇప్పుడు చంద్రబాబు మాట్లాడడం ఏంటని జగన్ అన్నారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా

**(మొదటి పేజీ తరువాయి)**

ఇది ఏమాత్రం క్షమించరాని నేరమని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో ఈ వ్యవహారంలో మత కోణం ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. బోర్డులో అన్యమతస్తుల కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయిందన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై భాజపా సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. ఇది ప్రజల విశ్వాసంపై నేరుగా జరిగిన దాడి. వారి నమ్మకాన్ని వమ్ముచేయడమే. పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ఇది. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. దీనికి కారకులను కఠినంగా శిక్షించాలి. ఇది ఏమాత్రం క్షమించరాని నేరం అని వ్యాఖ్యానించారు. 'వైకాపా ప్రభుత్వంలో హయాంలో అపవిత్రంగా లడ్డూలు తయారు చేశారు. వాటిల్లో వినియోగించిన ముడిసరకులు నాణ్యమైనవి వాడకపోవడం ఒక ఎత్తు.. అపవిత్రమైనవి వాడటం మరో ఎత్తు. తితిదే పరీక్షలు చేయించగా ఈ విషయం నిర్ధారణయింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం స్పష్టం చేశారు. తిరుమలలో ఇప్పటికే ఈ విషయంలో మార్పులు చేశామన్నారు. లడ్డూ తయారీలో నాణ్యమైన నెయ్యి వాడుతున్నామని.. దీంతో లడ్డూ నాణ్యత మెరుగుపడిందని చెప్పారు. దీన్ని మరింత మెరుగుపరుస్తామని, తిరుపతిని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో నాసిరకం వస్తువులతో పాటు జంతువుల కొవ్వు వినియోగించారనే ఆరోపణలతో చెలరేగిన దుమారంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీ స్పందించారు. దిల్లీలో జరుగుతున్న గ్లోబల్ ఫుడ్ రెగ్యులేటరీస్ సమ్మిట్‌కు హాజరైన ఆయన.. ఈ అంశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ' ఇది చాలా తీవ్రమైన విషయం. అందరినీ ఆందోళనకు గురిచేసే అంశం. ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం. ఏపీలో సీఎం చెప్పినట్లు ఇది చాలా తీవ్రమైనది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగాలి. ఆ తర్వాత తప్పు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# నెయ్యిలో కల్తీ ఉన్నట్లు గుర్తించాం

## కల్తీ నెయ్యిపై టిటిడి ఇవో శ్యామలరావు వివరణ



తిరుమల,సెప్టెంబర్20ఆంధ్ర ప్రగతి : తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న వేళ తితిదే ఈవో శ్యామలరావు స్పందించారు. శ్రీవారి లడ్డూ నాణ్యతపై కొంత కాలంగా ఫిర్యాదులు వస్తున్నాయి. నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడాను. వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. లడ్డూ నాణ్యతగా ఉండాలంటే.. నెయ్యి నాణ్యంగా ఉండాలని చెప్పారు. నెయ్యి నాసిరకంగా ఉందని గుత్తేదారుకు చెప్పాం. నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధారణకు తితిదేకు సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధరణ కోసం బయట ల్యాబ్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. రూ.411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత గుత్తేదారులు నాణ్యత పెంచారు అని ఈవో తెలిపారు. నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న.. 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధరణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపాం. ఎన్‌డీడీబీ చాలా ప్రముఖమైనది గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్టు నివేదికలు వచ్చాయి. వారంలో ల్యాబ్ నివేదికలు రెండు విభాగాలుగా ఇచ్చారు. నెయ్యి నాణ్యత 100 పాయింట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు ఎన్‌డీడీబీ తేల్చింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు ఉపక్రమించాం. ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం తితిదే చరిత్రలో ఇదే తొలిసారని ఈవో శ్యామలరావు చెప్పారు.

# చంద్రబాబు చావు కబురు చల్లగా చెప్పారు.!

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 20: ఆంధ్రప్రదేశ్ లో తిరుమల లడ్డూ వివాదం కాకరేపుతోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో లడ్డూలో జంతువుల కొవ్వులు, పంది కొవ్వు వినియోగించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే.ఈ మేరకు గుజరాత్ లోని ప్రభుత్వ లేబొరేటరీ నివేదిక ఇచ్చిందని చెబుతున్నారు.

మరోవైపు వైసీపీ నేతలు దేవుడిని రాజకీయాల్లోకి లాగితే మట్టికొట్టుకుపోతారని టీడీపీ నేతలను తిట్టిపోస్తున్నారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో విచారణ చేయించుకోవచ్చని సవాల్ విసురుతున్నారు. లేదా తిరుమలలో స్వామి వారి ముందు ప్రమాణం చేస్తామని గత ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్లుగా చేసిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి చెబుతున్నారు. అంతేకాకుండా ఈ వ్యవహారంలో వైసీపీ ఏకంగా ట్కహై కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అత్యవసర విచారణ జరపాలని కోరింది.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా లడ్డూ వివాదంపై స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణకు కేంద్ర హోం శాఖకు లేఖ రాస్తామన్నారు. లడ్డూలో నెయ్యి కల్తీపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ను కూడా కలిసి లడ్డూ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని షర్మిల హెచ్చరించారు.





దేశ విదేశాల తిరుమలకు భక్తులు వస్తారని, లడ్డూలో చేప నూనె, జంతువుల నూనెల వాడారంటూ చంద్రబాబు చెప్పారని.. ఇంత పెద్ద విషయాన్ని ఆయన ఇంత సులువుగా ఎలా చెబుతారని నిలదీశారు. లడ్డూలో జంతువుల నూనెలు కలిశాయంటూ చంద్రబాబు చావుకబురు చల్లగా చెప్పారని మండిపడ్డారు. జంతువుల నూనెతో తిరుమల లడ్డూలు చేస్తున్నారని చెప్పడం ద్వారా కోట్లాది మంది భక్తుల మనోభావాలు గాయపడ్డాయన్నారు.

లడ్డూలో జంతువుల నూనెల కలుస్తున్నాయని చంద్రబాబుకు ముందే తెలిస్తే ఇప్పుడు వరకు ఎందుకు చెప్పలేదని షర్మిల నిలదీశారు. 100 రోజుల సెలబ్రేషన్స్ లో చెప్పాలని ఆగారా అని మండిపడ్డారు. ఇంత ఆలస్యంగా ఎందుకు చెప్పారని.. అసలు చంద్రబాబు ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. వైసీపీపై విషం చిమ్మే ఉద్దేశంతోనే చంద్రబాబు లడ్డూలో జంతువుల నూనెలు కలుస్తున్నాయని చెప్పారా అని నిలదీశారు.

లడ్డూ విషయంలో కేంద్రానికి లేఖ రాశానని.. ఈ వ్యవహారంలో సీబీఐ విచారణ జరగాలన్నారు. దోషులెవరో బయటకు రావాలన్నారు. చంద్రబాబు చంద్రబాబు తన 100 రోజుల పాలనలో వైఎస్సార్ విగ్రహాలు ధ్వంసం చేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అలాగే 100 రోజుల మోడీ పాలన కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని విమర్శించారు. కనీసం కూటమి ప్రభుత్వమైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

వైసీపీ విశ్వసనీయతను కోల్పోయిందని షర్మిల ధ్వజమెత్తారు. వైఎస్సార్ మంచి పేరు తెచ్చుకుంటే జగన్ చెడ్డపేరు తెచ్చుకున్నారన్నారు. రుషికొండపై కబ్జాలు చేయడంతోపాటు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జగన్ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. ట్కగ్పి ఎస్సార్ కు, జగన్ కు ఎక్కడా పొంతనే లేదన్నారు. వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని షర్మిల జోస్యం చెప్పారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి సైతం వైసీపీలో ఉండరని తెలిపారు. ఈ నేపథ్యంలో షర్మిల వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.

# ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా

యువ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువగళం 100 కి.మీ. పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను మంత్రి లోకేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే 5ఏళ్లలో చిత్తూరు జిల్లా సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేనని అన్నారు. గత ఏడాది జనవరి 27వతేదీన కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంతనుంచి నేను ప్రారంభించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన విషయం మీకందరికీ తెలుసు. 11ఉమ్మడి జిల్లాలు, 97 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 2200 గ్రామాలను స్పృశిస్తూ 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో మరెవరూ చేయనివిధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 45రోజులపాటు 577 కి.మీ.ల మేర కొనసాగిన యువగళం పాదయాత్ర రికార్డు సృష్టించింది. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆరోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో మీరంతా కళ్లారా చూశారు. నా పాదయాత్రను అడ్డుకునేందుకు జిఓ.1 విడుదలచేసి, ఇదే బంగారుపాళ్యంలో నా ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకుని నా



గొంతునొక్కాలని విఫలప్రయత్నం చేశారు. కానీ, యువగళం అన్నది నా ఒక్కడి గొంతు కాదు... 5కోట్లమంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదు. పాదయాత్ర సమయంలో ప్రతి 100 కి.మీ.లకు ఒక అభివృద్ధి కార్యక్రమానికి మైలురాయివేసి, అధికారంలోకి వచ్చాక నెరవేర్చాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాను. అందులో భాగంగా యువగళం పాదయాత్ర 8వరోజు న బంగారుపాళ్యంలో 100 కి.మీ.లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడ తొలి మైలురాయిని ఆవిష్కరించాను. ఈ ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం అవసరం ఉందని స్థానికుల చెప్పిన మీదట ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తానని ఆనాడు హామీ ఇచ్చాను. పాదయాత్ర సమయంలో మీరు నాపై చూపిన అభిమానానికి రుణం తీర్చుకోవడానికి ఈరోజు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో మంత్రిగా మీ ముందుకువచ్చాను. బంగారుపాళ్యం ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నారు. తరచూ డయాలసిస్ కోసం దూరప్రాంతాలకు వెళ్లడానికి డబ్బు, సమయం ఖర్చవుతోంది. ప్రైవేట్ డయాలసిస్ సెంటర్లకు వెళ్లి వేలు వెచ్చించి డయాలసిస్ చేయించుకోవడం ఇక్కడి పేదలకు తలకుమించిన భారంగా మారింది. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మీ అందరి ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోపే ఈరోజున బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిస్తున్నాను. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుతో కిడ్నీబాధితులు వ్యయప్రయాసల కోర్చి దూరప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుంది. తమ ఊళ్లోనే ఉచితంగా డయాలసిస్ చేయించుకునే అవకాశం దొరుకుతుంది. యువగళం సందర్భంగా కుటుంబసభ్యుడి మాదిరిగా నాపై అభిమానాన్ని చూపి, ఈరోజు రాష్ట్రప్రజలకు సేవ చేసుకునే అవకాశమిచ్చిన ప్రజలందరికీ మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.యువగళం పాదయాత్ర బంగారు పాళ్యంలో 100 కి.మీ. చేరుకున్న సమయంలో తాను ఆవిష్కరించినశిలాఫలకం దగ్గర లోకేష్ సెల్ఫీ దిగారు. అభిమానులుతనను ఆపిన బంగారుపాళ్యం సర్కిల్లో ఆగి స్థానికులతో మాట్లాడి పాదయాత్రలో జరిగిన ఘటనలు గుర్తు చేసుకున్నారు. ఆ రోజున పోలీసులు మైకు లాగేయడంతో అప్పుడు తాను మాట్లాడిన భవనం ముందు సెల్ఫీ దిగారు. రాష్ట్రంలోచంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. బంగారుపాళ్యం కొత్తగా నిర్మించిన 30 పడకల ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రెడ్ క్రాస్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. తర్వాత ఆసుపత్రి ఆవరణలో మంత్రి లోకేష్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఐబీ బ్యాంకు సహాయంతో పల్లెల్లో పక్కా రోడ్లు.!

ఆంధ్ర ప్రగతి మంగళగిరి సెప్టెంబర్ 20: శుక్రవారం మధ్యాహ్నం క్యాంపు కార్యాలయంలో ఏఐఐబీ బ్యాంకు ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఓ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మొదట ఆ ప్రాంతంలో రవాణా మార్గాలు మెరుగవ్వాలనేది ఆర్థిక శాస్త్ర ప్రాథమిక సూత్రం. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోని రోడ్లు బాగుపడాలని, గ్రామాల మధ్య అనుసంధాన రహదారులు నాణ్యతతో ఉండాలనే ఆశయంతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకి దిశా నిర్దేశం చేశారు. పల్లె దారులకి అవసరమైన నిధులను ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్టిమెంట్ బ్యాంకు (ఏఐఐబీ) సమకూరుస్తుంది. రాష్ట్రంలో 250 మించి జనాభా ఉన్న ప్రతి గ్రామానికి పక్కా రోడ్ల సదుపాయం కల్పించేలా, గ్రామాల మధ్య అనుసంధాన దారులను నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏఐఐబీ ప్రతినిధులు పవన్ కర్కి, తౌషిక్ రెహ్మాన్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పవన్ కళ్యాణ్ ప్రాజెక్టు స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు స్వరూపాన్ని బ్యాంకు ప్రతినిధులు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు పవన్ కళ్యాణ్ కు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు బ్యాంకు ప్రతినిధులు, అధికారులతో



మాట్లాడుతూ " గ్రామీణ ప్రాంతాల్లో వేసే రోడ్లు వరదలకు కొట్టుకుపోకుండా, వర్షాలకు ఛిద్రం కాకుండా ఉండాలి. ఆధునాతన పరిజ్ఞానం ఉపయోగించి వీటిని పక్కాగా వేయండి. రోడ్ల నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దు. ఎక్కువ కాలం నిలిచిపోయేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతిసారీ రోడ్లు పాడవకుండా నిబంధనల ప్రకారం పటిష్టంగా రోడ్లు వేసేలా కాంట్రాక్టర్లకు స్పష్టమైన నియమావళిని ఇవ్వాలి. పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. ప్రాజెక్టు పూర్తి అయ్యేలోగా రాష్ట్రంలో రహదారులు లేని గ్రామాలు లేకుండా సమగ్రంగా ప్రాజెక్టు రూపకల్పన చేయండి. పనులు వేగంగా, పకడ్బందీగా జరిగేలా అధికారులు చొరవ తీసుకోవాలి" అన్నారు. ప్రాజెక్టులో భాగం అయినందుకు సంతోషంగా ఉందిఈ సందర్భంగా బ్యాంకు ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూప్రాజెక్టు అమలు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల నుంచి పూర్తి సహకారం ఉందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై, రహదారుల అనుసంధానంపై ఆయన మార్గదర్శకంలో ప్రాజెక్టు ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందుకు వెళు తుందని ఆకాంక్షించారు. ప్రాజెక్టు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉడుముడిలంక గ్రామంలో పర్యటించి అక్కడ రోడ్డుతో పాటు ఓ వంతెన నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఆధునాతన సాంకేతికత ఉపయోగించుకొని ఆ రోడ్డు అనుసంధానంపై డ్రోన్ తో సర్వే నిర్వహించినట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. సాంకేతికత సాయంతో ప్రాజెక్టు మరింత శరవేగంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మారిన అనుకూల పరిస్థితులను ఉపయోగించుకొని ముందుకు సాగుతామని, ఇదే స్ఫూర్తితో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం కూడా వేగవంతంగా జరగాలని, దీనికోసం మా వంతు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రగతిలో భాగమై గ్రామీణ రహదారుల నిర్మాణానికి ముందుకు వచ్చి సాయం చేసిన బ్యాంకు ప్రతినిధులకు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు ప్రతినిధులను సన్మానించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు బాలు నాయక్, శ్రీ సి.వి.సుబ్బారెడ్డి, పి.వి. రమణ మూర్తి, కె.చక్రవర్తి, బి.డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 21 సెప్టెంబర్ 2024

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే ఆలోచన చంద్రబాబు విరమించుకోవాలి.

-జీవో నంబర్స్ 107,,108 ని తక్షణమే రద్దు చేయాలి.

-మెడికల్ విద్యను నాశనం చేసి- పేద విద్యార్థులకు మెడికల్ విద్యను అందని ద్రాక్షా చేస్తున్న చంద్రబాబు.

-యువగలం పాదయాత్రలో మేము అధికారంలోకి వస్తే 107,108 జీవోలను రద్దు చేస్తామన్నా నారా లోకేష్ ఎక్కడ.?

-ఎపిలో 750 ఎంబీబీఎస్ సీట్లు నష్టం. మెడికల్ విద్యను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చంద్ర బాబు విరమించుకోవాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 20:

నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళాశాల లను గుజరాత్ మోడల్ పద్ధతి లో ఆ రాష్ట్రము లో 37 మెడికల్ కళాశాలు ఉంటే 6 మాత్రమే ప్రభుత్వ మెడికల్ కళాశాలలుగా ఉన్నాయయని మిగతావాన్ని ప్రైవేట్ వారి చేతిలో ఉన్నాయి అదే పద్ధతి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలను ప్రైవేట్, కార్పొరేటర్ సంస్థలకు ధరదాత్తం చేసే యోచన టిడిపి ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రయత్నం వేగవంతం చేస్తుంది. ఇది చాలా కుట్ర కార్పొరేట్ శక్తులకు పంట పండ్డినట్టే చంద్రబాబు పరిపాలన లో ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు పెద్దపీటా వేస్తూవస్తున్నారు.చంద్రబాబు 2015 లో తను అధికారం లో ఉన్న సమయం లో చిత్తూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ కళాశాల ఆపోలో కంపెనీ వారికీ జీవో నెంబర్ 125 తీసుకొచ్చి 3 ఏళ్ళు లిజ్ కి ఇచ్చేసాడు తరువాత 2016,జీవో నెంబర్ 40 తీస్కొని వచ్చి ఏకంగా 30 ఏళ్ళు లిజికి ఇచ్చాడు

ఇటీవల ఎన్ ఎం సి ఇటీవల పులివెందుల మెడికల్ కళాశాలలో 50 సీట్లు భర్తీ చేయాలని కోరితే చంద్రబాబు ఎన్ ఎం సి కి 50 సీట్లు భర్తీ చేయలేము అని లేక రాయడం చాలా దుర్మార్గమని వారన్నారు.చంద్రబాబు ఒక టీం వేసి గుజరాత్ తరహాలో ప్రైవేట్ వారికీ ఇవ్వాలని కుట్ర చేస్తున్నారని,గత ప్రభుత్వం ఎంబిబిఎస్ విద్యార్థులను భవిష్యత్తు కోసం 5 నూతన ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకోని రావడం జోవో :107,108,తో 50% బీసీ కేటగిరి తీసుకునీవచ్చి బిసి కేటగిరి లో సెల్ఫ్ ఫైనాస్ 15 లక్షలు 20,లక్షలు ప్రవేశ పెట్టి సీట్లు భర్తీ చేసారు.అప్పుడు ప్రతిభ ఉన్న నీట్ పరీక్ష లలో మంచి ర్యాంకు వచ్చిన రిజర్వేషన్ పొద్దుతున్న ఎస్సీ ఎస్టీ ,బీసీ ,మైనార్టీ విద్యార్థులు దెబ్బ తిన్నారని, అపుడు 50% ప్రభుత్వమే ఎంబిబిఎస్ సీట్లు అమ్మడం సరికాదు అని ఇతర వామపక్ష సంఘాల వారు పోరాటాలు చేసారు. పైగా ప్రతిపక్షం లొ టీడీపీ జనసేన బీజేపీ కూడా అంటే ఎన్ డి ఏ కూటమి ఎలా ప్రభుత్వమే ఎంబిబిఎస్ సీట్లు అమ్ముతారా అని వైద్య విద్యా వ్యాపారం చేస్తున్నారని పెద్ద పెద్ద గా అరిచి గోల పెట్టారు. మంచిదే కానీ ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చాక మాట మర్చి మెడికల్ విద్యను ప్రైవేట్ పరం చేయడం సరియైంద్ది కాదన్నారు.పైగా నారా లోకేష్ గారు యువ గళం పాదయాత్ర లొ మరి మరి చెప్పాడు మేమే అధికారం లొ వస్తే 100 రోజులలోనే జీవో నెంబర్ -107,108,రద్దు చేస్తా అని ఇపుడు ఏకంగా ప్రైవేట్ వ్యక్తులకు అప్పాజెప్పాలని చూడడం ఎంత మోసం పైగా వైద్యం శాఖ మంత్రి సత్యకుమార్ సిగ్గ లేకుంగా చాలేజ్ చేస్తారా? అని లెటర్ వ్రాసము ఎందుకు కంటే 5 మెడికల్ కళాశాల పూర్తి కాలేదు అని సాకు చెబుతారా మీరు దళితులు వెనుక బడిన మైనార్టీలకు ద్రోహం చేయాలని చుస్తే చూస్తూ ఊరుకోమని పోరాటాలకు సిద్ధం అవుతాం అని తస్మాత్ జాగ్రత్తని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కావున ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 107,108 రద్దు చేసి, రాష్ట్రములొ ఉన్న ప్రభుత్వం మెడికల్ కళాశాలు మౌళిక సదుపాయాలు కల్పించి, పోస్టులు భర్తీ చేసి,పూర్తి భవనాలను నిర్మించి,ఎంబీబీఎస్ సీట్లు లను భర్తీ చేయాలనీ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందిస్తున్న మంచి ప్రభుత్వం

-ప్రజల మధ్య ప్రభుత్వం 100 రోజుల పండుగ చేసుకుంటుంది.

-రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల/నంద్యాల 20:


ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కోవెలకుంట్ల మండలం గులదుర్తి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం - ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గ్రామ సర్పంచు, తాసిల్దారు, ఎంపీడీఓ, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నంద్యాల పట్టణంలోని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం రహిమాన్ పురం గ్రామంలో కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం జూపాడు బంగ్లా మండలం మండ్లె%శీ% గ్రామంలో గిత్త జయ సూర్య ఇది మంచి ప్రభుత్వం - ప్రజావేదిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. గత ప్రభుత్వం కంతుల వారీగా చెల్లించిన రీతిలో కాకుండా రెండవ నెల పెంచిన రు.1000 కలిపి మొత్తం 4000 రూపాయల పెన్షన్ అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. త్వరలో బనగానపల్లి నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్ల ప్రారంభానికి వేగంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి వివరించారు. భూ తగాదా సమస్యలను ప్రజలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రతి సోమవారము అర్జీల రూపంలో వినతులు స్వీకరించి ప్రాధాన్యత క్రమంలో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజా వేదికలో భూసార పరీక్షల నిర్వహణపై పలువురు రైతులు మంత్రిని కోరగా పరీక్షలకు సంబంధించి అగ్రికల్చర్ టెస్టింగ్ ప్రయోగశాలలో పరికరాల ఏర్పాటుకు 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా రైతులకు వివరించారు. గులదుర్తి గ్రామంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామంలో సమస్యలపై లేవనెత్తిన అంశాలపై మంత్రి ప్రస్తావిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా కాలువలో కూడిక తీయడం, పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడం, రహదారుల గుంతలను పూడ్చడం తదితర ప్రజా అవసరాల సమస్యలన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. గుల్లదుర్తి గ్రామంలో వెయ్యి ఇళ్ళు, 3500 మంది జనాభా ఉందని ప్రజల ఆకాంక్షలు, అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజలు మంత్రికి వివరించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పొలం పిలుస్తోంది గోడపత్రికను, ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను మంత్రి, కలెక్టర్ ఆవిష్కరించారు.

## మహానంది క్షేత్రంలో పొగాకు ఉత్పత్తుల వ్యర్థాల కలకలం

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 20: మహానంది క్షేత్రంలోని ఒక ప్రధాన ఆలయంలో పొగాకు ఉత్పత్తుల వ్యర్థాలు కలకలం రేపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గత కొంతకాలం నుంచి పొగాకు ఉత్పత్తులను( చైనీకైనా) ఉపయోగించిన అనంతరం వ్యర్థాలను ప్రధాన ఆలయం ముందున్న కటాంజనం ప్రక్కన ఉన్న కొద్దిపాటి ఖాళీ స్థలంలో వదిలి వేయడంతో పాటు వాటి వ్యర్థాలు ఆలయంలోని ప్రధాన కోనేరులో కి విసిరి వేయడం వేయడంతో పాటు ఖాళీ ప్రదేశంలో వదిలిన వ్యర్థాలు ప్రధాన కోనేటిలోకి కి చేరుతున్నట్లు ఆరోపణలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రధాన ఆలయంలో ఒక భాగంలోనికి ఎవరిని, ఏ భక్తులను అక్కడ పోవడానికి అనుమతించరు. కొందరు వీఐపీలు తప్ప. కానీ పొగాకు వ్యర్థాలు అక్కడికి ఎలా



చేరుతున్నాయి ఎవరు ఉపయోగిస్తున్నారు అనేదానిపై చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఆలయంలో పనిచేసే ఒకరిద్దరు ప్రధాన వ్యక్తులు పొగాకు ఉత్పత్తులను వినియోగించిన అనంతరం గుట్టు చప్పుడు కాకుండా కట్టంజనం వైపు నుంచి ప్రధాన కోనేరులోకి వేయడంతో పాటు కట్టంజనం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వేస్తున్నట్లు తెలుస్తుంది. ఆలయ అధికారుల పర్యవేక్షణ లోపల కారణంగా పొగాకు ఉత్పత్తులు ఆలయం లోపలికి తీసుకొని పోతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. సాధారణంగా క్షేత్ర పరిధిలో పొగాకు ఉత్పత్తులు నిషేధం. దీనిని అతిక్రమించిన వారికి జరిమానా కూడా విధిస్తారు. కానీ క్షేత్రంలోని ప్రధాన ఆలయంలోనికి పొగాకు ఉత్పత్తులు ఎలా తీసుకో పోతున్నారు అనేది చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. సాధారణంగా భక్తులు దేవుడితోపాటు గౌరవంతో, సంస్కారంలో భాగంగా కొందరికి నమస్కరిస్తారు. ఆలయ మర్యాదలను ,కీర్తి ప్రతిష్టలను కాపాడాల్సిన వ్యక్తులే ఒకరిద్దరూ ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు అవరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఇలాంటివి బయటపడుతున్నట్లు తెలుస్తుంది.

## సీఎం రిలీఫ్ కు మంత్రి ఫరూక్ కి చెక్కులను అందించిన పుర ప్రముఖులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఎం రవీంద్రారెడ్డి 2,00,000 , గెలివి చైతన్య 25,000 , కడియాల వెంకట కిషోర్ (డాక్టర్ కిషోర్) 25,000 మొత్తం 2,50,000 రూపాయల చెక్కులను విజయవాడ వరద బాధితుల సహాయార్థం మంత్రి ఫరూక్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం మంత్రి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కడియాల శ్రీహరి రావు జి వెంకటేశ్వర్లు కటకం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తితిదే ఆధ్వర్యంలో గోపూజ మరియు కుంకుమార్చనలు

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ సెప్టెంబర్ 20:

ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి రోజు భాగవత ప్రవచకులు డాక్టర్ వైష్ణవ వేంకట రమణమూర్తి చేస్తున్న భాగవత సప్తాహ ప్రవచన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని, సోమవారంతో ఈ కార్యక్రమాలు ముగుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఎస్.మల్లేశ్వర రెడ్డి, అర్చకులు రాజేశ్ కుమార్ శర్మ, జిల్లా ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి. వీరాంజనేయరావు, సి.రామకృష్ణ,మాధవరావు, ఇన్నర్ వీల్ సేవా సంస్థ అధ్యక్షులు ఉషారాణి, ఉమా కవిత, ప్రసాదు, నాగేంద్ర, జగదీష్, పుష్పభాయ్, భారతి, నాగమణి, విజయలక్ష్మి, చింతకుంట లక్ష్మీదేవి, వాణి, వెంకటసుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి వారి తాటాకు చప్పులకు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు భయపడడు


ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 20:

రాజీవ్ గాంధీ భవన్,-ఏఐసీసీ, పీసీసీ ,డీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల టౌన్ అధ్యక్షులు అధ్యర్యంలో యువ నాయకుడు రాహుల్ గాంధీ ని బిజెపి మంత్రులు ఆర్ స్ స్ నాయకులు చంపుతా ము నాలుక తీస్తాం అని బెదిరించి న్నారు విరి తాటాకు బెదిరింపులకు కాంగ్రెస్ సామాన్య కార్యకర్తలుకూడ భయపడరు అని టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య అన్నారు రాహుల్ గాంధీ కుటుంబం జవహర్ లాలు నెహ్రు మోదులుకొని వారి తల్లి సోనియా గాంధీ వరకు భారత దేశానికీ వారి తండ్రి రాజివ్ గాంధీ ప్రధాని గా సేవలు అంధిచిరి రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసే అర్హత ఉన్న మన్మోహన్ సింగ్ గారిని ప్రధాని గా చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ ది సోనియా గాంధీ గారిది ఈ మధ్య బిజెపి నాయకులు అవహేళన గా గాంధీ కుటుంబం ము ను మాట్లాడు తుంటే భారత దేశం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తచూస్తూ ఊరుకోరు మి నాలుకలు కోస్తారు స్వతంత్ర ము కోసం ప్రాణాలు అరిపించిన కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ (వారి కుటుంబం సభ్యులకోసం )ప్రాణాలు ను లెక్క చేయక కాపాడుకుందాం అని అన్నారుమూడోవా పోలీస్ స్టేషన్ యందు బిజెపి మంత్రులు పై సిఐ ద్వారా కేసు నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమం టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య ట్రెజరర్ ప్రసాద్ హమ్మద్ సుబ్బయ్య పాలుగోన్నారు


ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ



### -"ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్
### -టిడిపి ది పేదల ప్రభుత్వం ... మాది జవాబు దారి ప్రభుత్వం.
### -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 20: టీడీపీ ది పేదల సంక్షేమ ప్రభుత్వమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల నూనెపల్లె వాటర్ ట్యాంక్ దగ్గర ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాని ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంద్యాల నియోజకవర్గం నూనెపల్లె వాటర్ ట్యాంక్ దగ్గర నుంచి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి మంత్రి ఫరూక్ శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లు రూ.3000 నుంచి ఒకే సారి రూ.4000 లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచి అత్యంత సాహెూపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారన్నారు . ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారని. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా



10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల 437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ నీ ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5 లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు . పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వం అన్నారు .అదే విధంగా నంద్యాల నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. గ్రామానికి శ్మశానం , త్రాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జగన్ పాలనలో అన్ని రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి గత ఐదేళ్ల లో సాగిందని అన్నారు. జగన్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల ఆస్తులను కొట్టేయాలని ప్లాన్ వేశాడని. అది ఎన్నికల్లో పూర్తిగా బెడిసి కొట్టి ప్రజలు వైసిపి నీ తరిమి కొట్టారన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా విజయవాడ వరద బాధితులను ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , స్పెషల్ ఆఫీసర్ (పిడి) మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీదేవి , జైనాబి నాగార్జున మాజీ కౌన్సిలర్లు వాకా శివ శంకర్ యాదవ్ కృపాకర్ వాకా వరప్రసాద్ యాదవ్ మంజుల సుబ్బరాయుడు గుద్దేటి వెంకటేశ్వర్లు , కొట్టాల శివ నాగిరెడ్డి నూనెపల్లె జెపి బ్యాంకు తిమ్మయ్య వడ్డె జనార్ధన్ షేక్ మున్నా సాయిరాం జోసెఫ్ సంపంగి రామకృష్ణ విజయ గౌరీ నాగ రత్నమ్మ సుంకన్న రవి భారతి మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కట్టుకథలు చెప్పే జగన్ కు వాస్తవాలు రుచించవు

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా సెప్టెంబర్ 20: ల్యాబ్ లో సాక్ష్యాధారాలతో సహా నెయ్యిలో జంతువుల కొవ్వు వాడారన్న విషయం బట్టబయలైనా జగన్ తీరులో మార్పు రాలేదని, కొవ్వు కట్టుకథ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ల్యాబ్ నివేదికలు కట్టుకథలా? జంతువుల అవశేషాలు కట్టుకథలా? చేపనూనె, పందికొవ్వు ఉండడం కట్టుకథా? కట్టుకథలు చెప్పడం ఒక్క జగన్ రెడ్డికే చెల్లిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం ఎంపీ బైరెడ్డి శబరి పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ..పాపాలను కడిగేవాడు, కోరిన కోర్కెలు తీర్చేవాడు తిరుమల తిరుపతిపై కొలువుదీరిన శ్రీనివాసుడుఅని, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో రోజుకు 30వేలు-40వేల మంది దర్శించుకుంటారని, వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు నెలల తరబడి వేచిచూస్తారని, భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి లడ్డూ ప్రసాదం తీసుకుని, దాన్ని ఇంటికి తీసుకెళ్లి పూజ చేసి అందరికీ భక్తులు పంచుతారని, హిందువులు గోమాతను దేవతగా కొలుస్తారని, దేవుడితో సమానమైన గోమాంసం నూనెను లడ్డూలో వాడడం దుర్మార్గం అని, అత్యంత పాపం అన్నారు. తిరుమల తిరుపతి లడ్డూలో వాడే నెయ్యి కల్తీ చేయడం కంటే మరొక పాపం ఉండదని, ఈ పాపం జగన్మోహన్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వానిదేనని ఆమె ఆరోపించారు.

హిందుత్వాన్ని నమ్మనివాళ్లు, హిందువులు కాని వాళ్లు అయినటువంటి వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను జగన్ చైర్మన్ గా చేశాడమే ప్రధాన పొరపాటు అని విమర్శలు చేశారు.

వెంకటేశ్వరస్వామి ఓ నల్లరాయి అని, ఏడు కొండలు ఎందుకు? ఐదు కొండలు చాలు అని చెప్పి ఒక జీఓను వైసీపీ ప్రభుత్వం తెచ్చిందని,

1857లో సిపాయిల తిరుగుబాటు సమయంలో బ్రిటీషు వాళ్లు వాడే బుల్లెట్లకు గోమాంసం ఉందని తెలిసి బ్రిటీషు వారిపై విపరీతమైన తిరుగుబాటు మొదలైన ఘట్టం భారతదేశ చరిత్రలో ఉందని,

నేడు వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో గోమాంసం ఆనవాళ్లు, చేపనూనె ఉంది అంటే ఏం అనుకోవాలి?గత ఐదేళ్లలో హిందూ దేవాలయాలకు గౌరవం, విలువ ఇవ్వని ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని, శ్రీశైలం లడ్డూలో చికెన్ ఎముక వైసీపీ పాలనలో కనిపించిందని నేను చెబితే ఎవరూ పట్టించుకోలేదని, దేవాలయాలు ఇంకా ఎందుకున్నాయి? మన దేవుళ్లు ఎందుకు ఉన్నారు? అని నాకు అనిపిస్తోందని, తిరుమల లడ్డూను కల్తీ చేసిన వారికి ఉరితీసినా తప్పుకాదు అని, ముఖ్యమంత్రి చంద్రబాబు కఠిన శిక్ష వేస్తారని ఆశిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుపతి లడ్డూ క్వాలిటీ ఎలా ఉందని ల్యాబ్ టెస్టుకు పంపారు అంటే సీఎం చంద్రబాబు చిత్తశుద్ధిని మనం అర్థం చేసుకోవచ్చు అన్నారు.ఇంతకంటే మంచి ప్రభుత్వం ఉంటుందా? ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా లడ్డూను కల్తీ చేసిన వైసీపీ దుర్మార్గులకు కఠిన శిక్ష పడాలని నేను కోరుకుంటున్నానని ఎంపీ శబరి అన్నారు.

# అధిక వడ్డీలు ఆన్లైన్ మోసాలు పై కఠిన చర్యలు చేపట్టండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 20: జిల్లాలో అధిక వడ్డీలు గంజాయి మత్తు పదార్థాలు ఆన్లైన్ మోసాలు. భూకబ్జాలు. తాగుబోతుల వీరంగం. దొంగతనాలు లాంటి అరాచక రౌడీ యి జాన్ని అడ్డుకట్ట వేసి అరాచక శక్తులపై కఠిక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో బృందం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా కు సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ..జిల్లా కేంద్రమైన నంద్యాల తో పాటు ఆళ్లగడ్డ నందికొట్కూరు ఆత్మకూరు. డోన్.బనగానపల్లె పాణ్యం నియోజవర్గాలలో అధిక వడ్డీలతో పేద ప్రజల రక్తం తాగుతూ భూకబ్జాలు.రౌడీయిజం ప్రజలను భయభ్రాంతు చేస్తున్నారని మరోవైపు ఆన్లైన్ మోసాలు. తాగుబోతుల వీరంగం మత్తు పదార్థాల వల్ల ప్రజలు యువత. ఆకర్షితులై బానిసలుగా తయారవుతున్నారని. మరోవైపు అధిక వడ్డీలు తెచ్చుకొని వాటిని తట్టుకోలేక ఆత్మహత్య వైపు మళ్ళీ వారి జీవితాలను. కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని ప్రభుత్వాలు ఎన్నోసార్లు ఆన్లైన్ మోసాలను అరికట్టాలని ప్రయత్నించిన పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని వాటిని అరికట్టడం లో పోలీస్ వ్యవస్థ సరైన నిర్ణయాలను తీసుకొని వాటి నుండి పేద ప్రజలను కాపాడాలని అన్నారు.జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఆన్లైన్ మోసాలతో యువకుడు. ఆర్టిఓ ఏజెంట్ కరిముల్లా. ఉపాధ్యాయుడు ఖలీల్ ఆత్మ హత్యలు చేసుకోవడం అధిక వడ్డీల వల్ల మున్సిపల్ కార్మికుడు.దొంగతనం నేరంతో అబ్దుల్ సలాం కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని ఇటువంటి సంఘటనలు జరుగుతున్న ప్రజలు వాస్తవాలు తెలుసుకోకుండా మోసపోతున్నారని ఆవేదనతో తెలిపారు.నంద్యాల పట్టణం లో ని ఒకటవ టౌన్ పరిధిలో రోజు రోజుకు తాగుబోతుల వీరంగం. అధిక వడ్డీలు వసూలు చేయడానికి రౌడీయిజం చేస్తున్నా వారిపై రైల్వే స్టేషన్ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న మహిళలు.ప్రజలు అక్కడి రౌడీ. తాగుబోతుల మూక లతో భయభ్రాంతులకు గురవుతున్నారని ఇలాంటి వారిపై పోలీసు వ్యవస్థ వీటిని అరికట్టే దిశలో ప్రయత్నించి ప్రజలను ఇలాంటి మోసాలకు. మోసపోకుండా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే చర్యలు చేపట్టాలని పై నాయకులు తెలిపారు.

# రాహుల్ గాంధీని బహిరంగ బెదిరింపులకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు అందజేసిన డిసిసి అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్

ఆంధ్ర ప్రగతి కల్లూరు సెప్టెంబర్ 20 : కర్నూలు నగరంలోని రెండవ పట్టణ పోలీసు స్టేషన్ నందు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని చంపడానికి లేదా శారీరకంగా గాయపరచడానికి కూటమి నేతలు బహిరంగ బెదిరింపులకు వ్యతిరేకంగా నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జే లక్ష్మి నరసింహ యాదవ్ మరియు కర్నూలు పట్టణ అధ్యక్షులు జిలానీ భాష ఫిర్యాదు చేయడం జరిగింది అనంతరం మీడియాతో ప్రతినిధులతో లక్ష్మి నరసింహ యాదవ్ గారు మాట్లాడుతూ బిజెపి నాయకుడు తర్విందర్ సింగ్ మార్వా ఈనెల 11వ తారీఖు వాళ్ల బిజెపి కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై బహిరంగంగా హత్య బెదిరింపులను మాట్లాడాడు అందులో అతను "రాహుల్ గాంధీ బాజ్ ఆజా, నహీ తో ఆనే వాలే టైమ్ మే తేరా భీ వాహీ హాల్ హెూగా జో తేరీ దాడీ కా హాల్ హువా"

2) సంజయ్ గైక్వాడ్, ఎమ్మెల్యే, షిండే సేన (మహారాష్ట్రలో బిజెపి కూటమి భాగస్వామి) - వారు మాట్లాడుతూ బహిరంగంగా రూ 10లక్షల బహుమతిని ప్రకటించారు. ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ నాలుక కోసి ఎవరైనా నాకు ఇస్తే నేను వారికి ఈ బహుమతి ఇవ్వబడును అని 3. రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్నీత్ బిట్టు వారు మీడియాతో మాట్లాడుతూ బహిరంగంగా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని 'దేశంలోని నంబర్ వన్ టెర్రరిస్ట్' అని అన్నారు. మిస్టర్ బిట్టు ఉద్దేశపూర్వకంగా రాహుల్ గాంధీ పై ప్రజలు ద్వేషాన్ని మరియు ఆగ్రహాన్ని రెచ్చగొట్టేలా ప్రకటన చేశారు, హింసను ప్రేరేపించడం మరియు శాంతికి విఘాతం కలిగించే లక్ష్యంతో. ఈ ప్రకటనపై టీవీ ఛానళ్లు, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. 4) బీజేపీ నాయకుడు యుపి ప్రభుత్వ మంత్రి రఘురాజ్ సింగ్ -





అదేవిధంగా, ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ని 'భారతదేశంలో నంబర్ వన్ ఉగ్రవాది' అని బహిరంగంగా చెప్పారు. రాహుల్ గాంధీని హత్య చేయమని మరియు లేదా శరీరాన్ని గాయపరచాలని, అలాగే దేశ ప్రతిపక్ష నాయకుడిని ఉగ్రవాదిగా పిలుస్తూ వివిధ బిజెపి నాయకులు మరియు దాని మిత్రపక్షాలు జారీ చేసిన పై ప్రకటనలు/ బెదిరింపులు బిజెపి/ఎన్డిఎ భాగస్వామ్య పక్షాల వ్యక్తిగత ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ద్వేషపూరిత వ్యాఖ్యల ద్వారా అల్లర్లు, శాంతి విఘాతం మొదలైనవాటిని రెచ్చగొట్టడానికి సాధారణ ప్రజలలో అశాంతిని కలిగించే లక్ష్యంతో మాత్రమే బీజేపీ నాయకులు మరియు వారి మిత్ర పార్టీలు అలాంటి మాటలు చేస్తున్నారు. రాహుల్ గాంధీ సమాజంలోని మహిళలు, యువత, దళితులు మరియు ఇతర అణగారిన వర్గాల వంటి అణగారిన వర్గాలకు సంబంధించిన సమస్యలను నిరంతరం లేవనెత్తుతున్నారు మరియు అటువంటి ప్రజా కేంద్రీకృత సమస్యలను పరిష్కరించడంలో బిజెపి వైఫల్యం. అయితే, ఇది బిజెపి మరియు దాని మిత్రపక్షాలకు బాగా నచ్చలేదు, కాబట్టి పైన పేర్కొన్న వ్యక్తులు భారతదేశ ప్రతిపక్ష నాయకుడిపై ఇటువంటి ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడానికి వీరిని బీజేపీ నియమించింది.ఇంకా, ఈ సంఘటనల ద్వారా, బిజెపి / దాని మిత్రపక్షాల నాయకులు, ప్రతిపక్ష నాయకుడి భద్రత మరియు భద్రతకు హాని కలిగించాలని భావిస్తున్నారు అలాగే, దేశవ్యాప్తంగా ప్రజా శాంతికి భంగం కలిగించాలని చూస్తున్నారు, ముఖ్యంగా రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా జమ్మూ %ు% కాశ్మీర్ మరియు హర్యానా. పైన పేర్కొన్న వ్యక్తులు పైన వివరించిన విధంగా ప్రకటనలు చేయడమే కాకుండా, ఉద్దేశపూర్వకంగా ప్రజల దూకుడు/దౌర్జన్యాన్ని ప్రేరేపించడానికి, సామాజిక మాధ్యమాలు మరియు ఇతర మార్గాల ద్వారా సాధారణ ప్రజలలో వ్యాప్తి చేయడంలో వారి సహచరుల ద్వారా క్రియాశీల పాత్ర పోషించారు. రాహుల్ గాంధీ మరియు భారత జాతీయ కాంగ్రెస్ మద్దతుదారులు/ సభ్యులు, తప్పుడు, అవాస్తవ, ప్రేరేపిత మరియు ద్వేషపూరిత ప్రకటనల ఆధారంగా. అందువల్ల, బాన్స్ , 2023 యొక్క సంబంధిత నిబంధనల ప్రకారం ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే ఫైర్ నమోదు చేయించి వారిని తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేశాం.

ఈ కార్యక్రమంలో కర్నూలు నగర అధ్యక్షులు షేక్ జిలానీ భాష నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, మనపటి శ్రీనివాస్ గౌడ కురువ రవి కుమార్ రత్నం రియాజ్ భాష మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు నుండి విజయవాడకు రైలు సౌకర్యం కల్పించండి

### -రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణను కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్.
### -ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందించిన మంత్రి టి.జి భరత్.



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ/కర్నూలు సెప్టెంబర్ 20: కర్నూలు టౌన్ నుండి విజయవాడ జంక్షన్ వరకు రైలు సౌకర్యం కల్పించాలని రైల్వేశాఖ సహాయ మంత్రి వి. సోమణ్ణను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి సోమణ్ణను రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కలిసి రైల్వే సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్ నెట్ వర్క్ సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు.

ఇదే సమయంలో కర్నూలు నుండి రాజధాని అమరావతికి ప్రత్యక్ష రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాలతో సహా అధికారిక పనులకు హాజరు కావడానికి అమరావతి చేరుకోవడానికి ఎంతో కష్టంగా ఉందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ పారిశ్రామిక కేంద్రం అభివృద్ధి చెందుతోందని వివరించారు.

కర్నూలు జిల్లాలో అనేక వ్యాపార కార్యకలాపాలు సాగుతున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి టి.జి భరత్ తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముంబైతో కర్నూలు జిల్లా పారిశ్రామికవేత్తల వ్యాపార కనెక్టివిటీని మెరుగుపరచడానికి, కర్నూలు నుండి ముంబైకి వారంలో ఒకటి లేదా రెండుసార్లు రైలు సౌకర్యం కల్పించాలన్నారు. కర్నూలు టౌన్ నుండి విజయవాడ జంక్షన్ వరకు రోజువారీ రైలు సర్వీసును కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు.